అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 30 నవంబర్ 2024 పేజీలు : 04

హామీలు అన్ని నెరవేర్చే దిశగా పనిచేస్తాం

రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పనుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

కూడేరు మండలంలో బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ , సభలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు, నవంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ఆయా గ్రామాలకు చెప్పిన హామీలు అన్ని నెరవేర్చే దిశగా పనిచేస్తామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం ఎం.ఎం.హళ్లి గ్రామానికి సంబంధించి నూతనంగా నిర్మించిన తారు రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఎం.ఎం.హళ్లి నుంచి సిద్ధరాంపురం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద 1.99 కోట్లతో నిర్మించిన 4.475 కిలోమీటర్ల బీటీరోడ్డును ప్రారంభించడం జరిగింది... ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గ్రామస్తులకు తాను రుణపడి ఉన్నారన్నారు. గ్రామంలోకి వస్తుంటే గ్రామస్తులు చూపించిన ఆదరాభిమానాలకు వెయ్యి ఏనుగుల బలం వచ్చిందని, ఇంకా 10 రెట్లు ఎక్కువగా పని చేయాలని ఉందన్నారు. ఇది మొదలు మాత్రమేనని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కూడా చెప్పిన హామీలు అన్ని నిలుపుకునే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ప్రారంభిస్తామన్నారు. గత ఐదేళ్లపాటు నాయకులకు ఇచ్చిన అవకాశాలు వినియోగించుకోలేదని, ప్రజలకు మేలు చేసే ఒక మంచి పని చేయలేదన్నారు. తాము శాశ్వతంగా ప్రతి గ్రామానికి, ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు. గ్రామానికి అవసరమైన పనులు, పరిశ్రమలతో పిల్లలకు ఉద్యోగాలు తీసుకొచ్చే రెండు ప్రధాన లక్ష్యాలను పెట్టుకుని పని చేస్తున్నామన్నారు. గ్రామస్తులు చూపించిన ఆధారాభిమానాలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ భాష, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి నేత శ్రీధర్ చౌదరిలను గ్రామస్తులు సన్మానిస్తున్న దృశ్యం

హంగూ ఆర్భాటాలకు దూరంగా సీఎం పర్యటన

-మంత్రి పయ్యావుల కేశవ్

విలేఖర్లతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్.

రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలో నేమకల్లు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన హంగు ఆర్భాటాలు లేకుండా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నేమకల్లు గ్రామంలో ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యటన ముఖ్యఉద్దేశం రాష్ట్ర ముఖ్యమంత్రి సామాన్య ప్రజలతో మమేకమై ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలను క్షుణంగా పరిశీలించి తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి పర్యటన ముఖ్యఉద్దేశమన్నారు. గతంలో ముఖ్యమంత్రి పర్యటనలు అంటే హంగు ఆర్భాటాలతో వేలాది మందిని జనాలను తరలించి వేల సంఖ్యలో డ్వాక్రా మహిళలను తరలించి అందుకు బిన్నంగా సాదా శీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల ఫించన్ల పంపిణీ సందర్భంగా ఒక గ్రామం ఎంపిక చేసుకుని దేవాలయం వద్దో, రచ్చబండ వద్దో సమావేశం నిర్వహించుకొని ప్రజలతో సంక్షేమ పథకాలపై వారికి ఉన్న సమస్యలపై పూర్తిగా క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో అని తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రిని చూడటానికి వేలాది మంది తరలివస్తుంటే వారిని రావద్దని చెప్పడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే సంక్షేమ కార్యక్రమాలైన ఫించన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి నెలలోనే ఫించన్లు రూ.7వేలు లబ్దిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. సంక్షేమం తోపాటు అభివృద్ధి పథకంలో భాగంగా గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన రోడ్ల మరమ్మత్తులను నిధులు విడుదలచేసి జనవరిలోగా గుంతలు లేని రోడ్లుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఇది పనిచేసే ప్రభుత్వమని , అభివృద్ధి సంక్షేమం సమానంగా తీసుకెళ్లే ప్రభుత్వమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన నియోజకవర్గం అభివద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తున్నారని, ఈ నేపథ్యంలో భైరవాణితిప్ప ప్రాజెక్టు, హెచ్చెల్సీ ఆదునీకరణ కోసం రూ.35కోట్లు నిధులు రాబట్టుకోవడంలో కృషి చేశారన్నారు. రాయదుర్గం అభివృద్ధి కోసం నేడు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా ముఖ్యమంత్రికి సమగ్ర నివేధిక అందించనున్నట్లు, ఆయనే కాకుండా జిల్లాలోని మంత్రిలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కాదులూరు మోహన్‌రెడ్డి తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. జిల్లా ఎస్పీ జగదీష్

నేడు నేమకల్లు గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పర్యటనకు రానున్నారని, దీనికోసం అన్ని రకాలైన భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. ఈ భద్రలతో ఆరు మంది డిఎస్పీలతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసినట్లు ఆయన తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన కార్యక్రమం కాబట్టి బయటి నుండి వచ్చే వ్యక్తులను ఎవరిని అనుమతించ బోమంటూ ఆయన పేర్కొన్నారు.

స్వగ్రామంలోనే యువతకు ఉపాధి మంత్రి సవిత

- ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు .. - మోడల్ పంచాయతీగా రాంపురం

మంచినీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సవిత, సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ నవంబర్ 29 ప్రభాతవార్త

స్వగ్రామాలలోనేయువత ఉంటూ పరిశ్రమల ద్వారా ఆదాయం అర్జించేలా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌలి శాఖ మంత్రి సవిత అన్నారు శుక్రవారంమండల పరిధిలోని రాంపురం గ్రామం పంచాయతీ కొండపల్లి గ్రామంలో మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన తదనంతరం ఆమె సభలో మాట్లాడారు. యువతపారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్ ఎస్ ఎం ఈ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ల ద్వారా పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసి గ్రామాలలో పరిశ్రమల నెలకొల్పనకు కృషి చేస్తా ఉన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో ఓహెచ్ఆర్ తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయనున్నామన్నారు. వచ్చే ఏడాది నుంచి నియోజక వర్గంలో ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నామని వెల్లడించారు. పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ కొండపల్లి గ్రామంలో రూ.30లక్షలతో త్రాగునీటి పథకం పూర్తి చేస్తామన్నారు. .. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, కొండపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. నియోజక వర్గంలో గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కియా పరిశ్రమకు నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అవసరం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా ట్రేడ్ ల్లో నైపుణ్యం కలిగేలా ఐటీఐ నెలకొల్పనున్నట్లు మంత్రి తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఐటీఐలో విద్యాభ్యాసం తరవాత నియోజక వర్గానిక చెందిన యువత కియాలో సులభంగా ఉద్యోగాలు పొందవచ్చునని ఆమె తెలిపారు మోడల్ పంచాయతీగా రాంపురంను అభివృద్ధి పరుస్తామన్నారు గతఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన రాంపురం పంచాయతీ వాసులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే పంచాయతీని దత్తత తీసుకున్నామని, దీనిలో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రాధాన్యతాపరంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే నియోజక వర్గంతో పాటు పంచాయతీలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతులని ఆమె తెలిపారు చంద్రబాబు పాలనలో మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పనులు ప్రారంభంకానున్నాయన్నారు. . పొలం పిలుస్తోంది పేరుతో రైతన్నలకు అండగా నిలిచామన్నారు.

దీపం 2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలతో పాటు సామాజిక పెన్షన్లు కూడా అందిస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం పడితే...ముందేరోజే సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. . జగన్ పాలనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని మండిపడ్డారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వరరావు శ్రీనివాసులు సిద్దయ్య శ్రీరామ్ యాదవ్ పాల్గొన్నారు.

వెంకట్రాం మీ ఇంటికి వస్తా నీ అంతు చూస్తా

- మా అన్న దయ దాక్షిణ్యాల మీద నీవు రాజకీయాల్లోకి వచ్చావ్
- ఎమ్మెల్యేగా ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడ్డావు
- అనంతపురంలో టిడిపి వాళ్లు అనంతతో లాలూచీ పడ్డారా?
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పై జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జె.సి.ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, నవంబర్ 29, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డి పై టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పైన, టిడిపి ఎమ్మెల్యేలు ఎంపీలపై మళ్లీ ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తారని, నీ అంతు చూస్తానని , మీ ఇంటికి వచ్చి బడిత పూజ చేస్తా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అంటూ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తాడపత్రి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యేలను వెనుకేసుకొస్తే సహించేది లేదని ఆయన హెచ్చరికలు చేశారు. శుక్రవారం తాడపత్రిలో జేసు ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఘాటైన వ్యాఖ్యలు చేశారు .. శుక్రవారం విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పలు విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లను ఎత్తి చూపుడంతో పాటు పలువురు టిడిపి ఎమ్మెల్యేలు ఇసుక, మట్టి, మందు, బూడిద అమ్ముకుంటున్నారని ఆరోపణ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే , తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి జేసి దివాకర్ రెడ్డి దయ దక్షిణ్యాలతో అనంత వెంకటరామిరెడ్డి పదవులు అనుభవించారని మా వల్ల లబ్ధి పొంది మా గురించే ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. అనంత వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి పత్రికల్లో రాయలేని విధంగా బూతులు తిట్టారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనంతపురం మున్సిపాలిటీలో 24 కోట్లు ఎలా తీసుకున్నావు మీ అబ్బ సొమ్మా అని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అనంతపురం ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రతినెల 5 లక్షల రూపాయలు తీసుకున్నావని ఆయన ఆరోపించారు. మీ ఇంటి దగ్గరికి వచ్చి కొట్టినా దిక్కు లేదని ఆయన అనంత వెంకట్రామ్ ని ఉద్దేశించి విమర్శించారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి వచ్చి ఏమైనా ఆడుకుంటాడా అని ప్రశ్నించారు. గతంలో ముచ్చుకోట మా గనిలో అక్రమంగా మైనింగ్ చేసుకున్నావన్నారు. నీ అక్రమాలపై విచారణ చేయించి ఆధారాలు బయటపెడతానన్నారు. అనంతపురం ప్రభుత్వ ఐటిఐ వద్ద ఆక్రమించిన రోడ్డు ఆధారాలతో బహిర్గతం చేస్తానన్నారు. డిసెంబర్ 5 మీ ఇంటికి వస్తానని ఎవరు అడ్డు వస్తారో చూస్తానని ఆయన హెచ్చరించారు. హెచ్చరించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పై అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని లాలూచి పడ్డారేమోనని అనుమానం వస్తుందన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన, టిడిపి ఎమ్మెల్యేలపై అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపణలు చేసినా అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు.. .టిడిపి జనసేన నాయకులపై ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకోమన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పై జేసీ ప్రభాకర్ రెడ్డి పలు ఆరోపణలు చేశారు. అనంతపురంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడూ అనంతపురం కంపోస్ట్ యార్డ్ శుద్ధిచేసే పని 26 కోట్లకు నీ బినామీ పేరు మీద తెచ్చుకోలేదా అని ఆయన ప్రశ్నించారు. 3లక్షలా 34 వేల టన్నుల చెత్త శుద్ధిచేయాలని అందులో ఉండగా నువ్వు మాత్రం సగం కూడా పూర్తి కాకుండానే యం. బుక్ చేయించుకొని 9 కోట్ల రూపాయల బిల్లు తీసుకున్నావ్ అని, అప్పట్లో ఇదే విషయమై మీ వైసిపి కార్పొరేటర్లు మాట్లాడింది నిజం కాదా ఆయన ప్రశ్నించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్య కాంట్రాక్టర్ ఆసుపత్రిలో పారిశుద్యం లేకపోయినా నెల నెల నీ ఇంటికి ఆ కాంట్రాక్టర్ 5 లక్షలా 40 వేల రూపాయలు తెచ్చి ఇచ్చింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. అనంతపురం లో గుత్తి రోడ్డుకు 58 కోట్లతో టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్ దగ్గర నుంచి 6 కోట్ల రూపాయలు కమీషన్ తీసుకున్నది నిజం కాదా? జెసి ప్రభాకర్ రెడ్డి నిలదీశారు.. ప్రభుత్వ భూములను నీ కుటుంబ సభ్యుల పేర్ల మీద పట్టాలు పొంది. లో ఎక్కించుకోవడం నిజం కాదా? ఆయన తీవ్రస్థాయిలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రాముడు పై విమర్శలు చేశారు. మీ YSR ప్రభుత్వం లో ఉన్న అప్పటి పలువురు లీలితి లు విచ్చలవిడిగా అక్రమ ఇసుక దోపిడీ చేసి వేల కోట్లు మింగినప్పుడు ఆ రోజు నీ నోరు ఏమయ్యింది అన్నారు. ఈ అక్రమ ఇసుక దోపిడీ తాడిపత్రిలో జరిగితే నేను National Green Tribunal , హైకోర్ట్ కి వెళ్ళి పోరాడింది నేనే. కానీ హైకోర్ట్ ఆర్డర్ వచ్చినా కూడా ఈ అక్రమ ఇసుక రవాణా నివారించ లేదు అని జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మరొక్కమారు ప్రెస్ మీట్ పెట్టి మా చంద్రబాబు నాయుడు పై గాని, నా మీద కానీ మా లీలితి ల మీద కానీ మాట్లాడితే నాలుక కోస్తా ! అని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు..

మీకు ఓటు వేయకపోతే డివిజన్‌ప్రజలను పట్టించుకోరా..?

- మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- 40వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి గెలిచారని వివక్ష చూపుతారా..?
- సీఎం చంద్రబాబు సహకారంతో ప్రాధాన్యత వారీగా సమస్యలు పరిష్కరిస్తా..



డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతో 40వ డివిజన్‌పై కక్ష కట్టి గత నాలుగేళ్లుగా ఒక పని కూడా చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అధికారులతో కలిసి ఆయన గురువారం ఉదయం 40వ డివిజన్ ఆజాద్‌నగర్‌లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, ఇళ్ల పట్టాలు, త్రాగునీటి వంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత నాలుగేళ్లలో ఇక్కడ ఒక అభివృద్ధి పని కూడా జరగలేదన్నది ప్రజలు చేబుతుంటే ఆశ్చర్యం వేసిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం గత మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని ఓడించి, స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న శ్రీలక్ష్మిని గెలిపించారన్నది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. కనీసం డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించకపోవడం, ఒక తట్టెడు మట్టి కూడా తీయకపోవడం సరైంది కాదని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ ఇళ్ల పట్టాలతోపాటు ఇతర సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళీ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పోరేషన్ డైరెక్టర్ పోతల లక్ష్మినరసింహులు, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్‌కడియాల కొండన్న, వాల్మీకి డెవలప్‌మెంట్ ఫెడరేషన్ స్టేట్‌డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, దత్తాత్రేయ కమిటీ ఆలయ చైర్మన్, టిడిపి నాయకుడు నలబోలు మధు రాయల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాలార్ బాషా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పోరేటర్లు రాజారావు, సరిపూటి రమణ, గుర్రంనాగభూషణం, సరళ, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్‌బాబు, మహిళా నాయకురాలు వడ్డే భవాని, తెలుగుదేశం పార్టీ నాయకులు వన్నూరప్ప, ఈడిగ నాగభూషణం, కనుమ చౌడయ్య, నెట్టెం బాలకృష్ణ, టైలర్ శీనా, సిరిశాల రాంబాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయని చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా....

- హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలు వద్దు - తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయలేని చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను 10 శాతం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలినవి అమలుచేసేవి కావు గాలిమాటలేనని వారే ఒప్పుకొంటున్నారన్నారు. రాష్ట్రానికి భారంగా మారిన టిడిపి హాయంలో విద్యుత్ సంస్థలతో కుదుర్చుకున్న పిపిఏలను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రద్దు చేశారన్నారు. రద్దు సమయంలో అనేక రాష్ట్రాలతోపాటు పలు కంపెనీల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా రాష్ట్రానికి భారంగా ఉన్న వాటిని రద్దు చేయడం వల్ల రూ.2 లక్షల కోట్లు ఆదాయం చేకూర్చి సంపద సృష్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సికి రూ.2.49 కి ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి ఆర్థిక భారాన్ని తగ్గించుకున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం చేసుకుంటే ఆదానితో అదే విధంగా లబ్ది జగన్ పొందినట్లా అని ఆయన ప్రశ్నించారు. సికి ప్రభుత్వ సంస్థ అని అప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉందని, సికి అధికారులను ప్రశ్నించ గలిగే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఏపి ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందిస్తే జగన్ చేసిన తప్పా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు వర ప్రసాది అయిన హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలను తీసుకోవద్దని టిడిపి ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారు. నిన్నటి డిఆర్‌సి సమావేశంలో హంద్రీనీవా మొదటి ఫేస్‌ను వెడల్పు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే రెండో ఫేజ్‌లో కాలవ లైనింగ్ చేపట్టాలంటే తీసుకున్న నిర్ణయం వల్ల భూ గర్భ జలాలు తగ్గిపోవడమే కాకుండా భవిష్యత్తులో కాలువ వెడల్పుకు అడ్డంకిగా మారుతుందన్నారు. అనాలోచితంగా అధికారులు ఎవరైనా నిర్ణయాలు తీసుకున్నా జిల్లాప్రజా ప్రతినిధులు ఆమోదించ వద్దని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి గాండ్ల మహేశ్వరి
శ్రీ గాండ్ల మల్లిఖార్జున గారు.
పంచాయితీ కార్యదర్శి తూములచెర్ల
మానాన్న గారైన గాండ్ల మల్లిఖార్జున
గారు కనగానపల్లి మండలం తూముచెర్ల పంచాయితీ కార్యదర్శి నేడు 30-11-2024 శనివారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు.
వేదిక: యంపిడీఓ కార్యాలయం కనగానపల్లి
సమయం: ఉ. 11 గం.లకు
ఇట్లు మీ కూతురు..
గాండ్ల విశ్వర్య B.Sc

వేణురెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రణయ్

వైసిపి మీడియా కోఆర్డినేటర్ గా ప్రణయ్

హిందూపురం నవంబర్ 29 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక మీడియా కోఆర్డినేటర్ గా ప్రణయ్ రెడ్డిని మరోసారి నియమిస్తూ ఆ పార్టీ నియోజక ఇంచార్జ్ దీపిక ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలి

రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు బిఎం.నాదల్.

రాయదుర్గ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త:

స్టీల్ ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు బిఎం.నాదల్

రాయదుర్గం నియోజకవర్గం పరిసరాల మండల ప్రాంతాల్లో విద్యుత్ గాలిమర్లు, గ్రీన్ ఎనర్జీ, ఉతకల్లు రిజర్వాయర్ నీటితో ఓబులాపురం గనుల ద్వారా ఇనుప గనులతో భారీ మెగా ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చొరవ చూపాలని స్టీల్ ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు బిఎం. నాదల్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కోరాలని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. బొమ్మనహాళ్ మండలంలో శనివారం పర్యటన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి విషయం పై ఎమ్మెల్యే, నాయకులు, చర్చించాలని తెలిపారు. రాయదుర్గం నుండి బళ్ళారి బైపాస్ ఏర్పాటు మరియు బళ్లారి వరకు హైవే నిర్మాణం, వాటిపై రాష్ట్ర నూతన రోడ్ల పాలసీ ద్వారా నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అనకాపల్లిలో ఏర్పాటు అవుతున్న నిపాన్ స్టీల్, మీటల్ స్టీల్ వంటి పారిశ్రమలు, నియోజకవర్గంలో కూడా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి మెకానిజం పెంచి భారీ యువతకు ఉద్యోగాలు ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుతో చర్చించి పారిశ్రమలు ఏర్పాటుకు చొరవ చూపాలని, ముఖ్యమంత్రఇ పర్యటన సందర్భంగా రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఏఐవైయఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి

డి.హీరేహాళ్, నవంబర్ 29 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐవైయఫ్ రాష్ట్రష కైన్సిల్ సభ్యులు కొట్రేష్.

రాయదుర్గం తాలుకాలో 2025 జనవరి 6న అనంతపురం జిల్లా నిర్మాణ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలను జయంప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హీరేహాళ్ మండలంలోని మురిడి గ్రామంలో నూతన మండల కమిటీని ఏర్పాటుచేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా బాబు యోగేంద్ర తోపాటు మరో 11 మంది కమిటీ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మన దేశ భవిషత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమైనదని, యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావజాలం, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను మానవత్వాన్ని పెంపొందించడానికి అఖిల భారత యువజన సమైక్య నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో 2025 జనవరి 6న రాయదుర్గంలో జరిగే ఏఐవైయఫ్ నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నేపథ్యంలో యువత మేలుకోవాలి చైతన్యం పొందాలని, సంఘటితం కావాలి సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై కన్నెర చేయాలని, ప్రగతిశీల ఉద్యమాటబాట పట్టాలని, దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌత్వాన్ని కాపాడుకుంటూ ప్రజాస్వామ్యం లౌకిక వ్యవస్థల పటిష్టత కోసం,అంతరాలు లేని నవసమాజ నిర్మాణమే లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్షులు కుమార్, నాయకులు జునైద్, అబూ, నని, నవీన్, శివశంకర్, మంజు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలంటూ డిఎంహెచ్ఓ ఆదేశం

డి.హీరేహాళ్, నవంబర్ 29 ప్రభాతవార్త:

స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ ఈబి.దేవి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా రెండు మండలాల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారిణి ఈ.భ్రమరాంబికా దేవి ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి వైద్యాధికారి శ్రవణ్‌కుమార్‌తో కలిసి పీహెచ్సీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. డి.హీరేహాళ్ మండలంకు సమీపంలో ఉన్న బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామానికి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని డి.హీరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్యాధికారిణి ఆసుపత్రికి చేరుకొని స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి అత్యవసరంగా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మందులు తదితర సరంజామా ఉందా లేదా అన్న అంశాలను ఆమె క్షుణంగా పరిశీలించి సంతృప్తి చెందారు.

బైర సముద్రం సచివాలయ రికార్డు తనిఖీ చేసిన ఎంపిడిఓ నందకిషోర్

బ్రహ్మసముద్రం నవంబర్ 29 ప్రభాతవార్త

సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని బైరసముద్రం సచివాలయమును ఎంపీడీవో నందకిషోర్ శుక్రవారం తనిఖీ నిర్వహించారు సచివాలయంలోని సచివాలయ ఉద్యోగుల హాజరు రికార్డులను పరిశీలించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం కు వచ్చిన ప్రజలకు ప్రభుత్వం సేవలందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు అనంతరం ఉపాధిహామీ పథకంద్వారా రైతులకు అందించిన ఆర్టికల్చర్ మామిడి చెట్లు రైతుల పొలాలలోకి వెళ్లి మామిడి చెట్లను పరిశీలించారు ఎండాకాలంలో చెట్లను నీరు పోసి కాపాడుకోవాలని సూచించారు.

సిసిరోడ్ల పనులు ప్రారంభం

బ్రహ్మ సముద్రం నవంబర్ 29. ప్రభాతవార్త

చేలిమెపల్లి లోసి సి రోడ్డు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చేలిమేపల్లి గ్రామము నందు యస్ సి కాలనీయందు 5.లక్షల రూపాయలు యన్ ఆర్ జి యస్ నిధులతో 133 మీటర్ల సి సి రోడ్డును వేగంగా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకటేశులు గుత్తేదారు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయనిధిని బాధితులకు అందిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం మండల పరిధిలోని డి.కొండాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ యాదవ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అందించారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో బాధితుడు వెంకటేశులు యాదవ్‌కు రూ.1,45,318 చెక్కును వారి కుటుంబానికి ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సొమ్మును బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు, మాజీ సర్పంచ్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించి న్యాయం చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్

డి.హీరేహాళ్, నవంబర్ 29 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్

డి.హీరేహాళ్ మండలంలో పచ్చని పంటలతో కళకళలాడాల్సిన పంట పొలాలు, ఈ పంటల ద్వారా వచ్చే ఆదాయంతో జీవించే రైతుల పరిస్థితి దయనియంగా మారిందని, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు పరిధిలో ఉన్న స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు మరియు కంకర మిషన్ కసర్ల వల్ల వెవడుతున్న కాలుష్యం వల్ల రైతుల సాగు చేస్తున్న పంటలు సరైన దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అంతేకాకుండా ఈ పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యాన్ని పీల్చి పరిశ్రమల చుట్టూ ఉన్న గ్రామాల్లోని రైతులు, ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వీటి విషయంపై స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో ఆయన దృష్టికి తీసుపోయి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. లోకేష్ డిమాండ్ చేవారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ పరిశ్రమల వల్ల ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు కానీ, కాలుష్య నియంత్రణ అధికారులు గానీ కనీసం ఆయా పరిశ్రమలు మరియు గ్రామాలవైపుగానీ, రైతులు, ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రైతులకు, ప్రజలకు రెవెన్యూ అధికారులు, కాలుష్య నివారణ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. మరో వైపు రైతులను ఆదుకోవాల్సిన పరిశ్రమల యాజమాన్యం కేవలం ఎకరాకు రూ.1800 నుండి రూ.2వేలు వరకు మాత్రమే నష్టపరిహారం రైతులకు చెల్లించడం దుర్మార్గమైందన్నారు. కనీసం రైతులకు ప్రస్తుతం అందిస్తున్న పంట నష్ట పరిహారం కూడా సక్రమంగా ప్రతి సంవత్సరం అందించకుండా సంవత్సరాల తరబడి బకాయిలు పెడుతున్నారన్నారు. కావున రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఈ సమస్యలపై స్పందించి ప్రతి రైతుకు ఎకరాకు రూ.30వేల నుండి రూ.40వేలు వరకు పంట నష్టపరిహారం ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెల్లించేలా మరియు అనారోగ్యల బాంరిన పడుతున్న ప్రజలకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు కనీసం రెండు నెలలకు ఒకసారి ఆయా గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి వైద్యం అందించేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని సిపిఎం పార్టీ తెలియజేస్తుందని, పై సమస్యలన్నింటిని ఈ నెల 30వ తేదీన బొమ్మనహాళ్ మండల పర్యటనకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు మరియు ప్రజలకు న్యాయం జరిగే విధంగా చొరవ చూపాలని సీపీఎం పార్టీ తరుపున రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఆర్టీసీ రీజనల్ ఛైర్మెన్ పూల నాగరాజు

రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త:

విలేఖర్లతో మాట్లాడుతున్న ఆర్టీసి కడప రీజనల్ ఛైర్మెన్ పూల నాగరాజు

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా ఆర్టీసి రీజనల్ ఛైర్మెన్ పూల నాగరాజు ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హెలీఫ్యాడ్, గ్రామసభ వేధికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నేమకల్లు గ్రామానికి వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగు సార్లు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పరిపాలించాడన్నారు. ఓ విన్నూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, గ్రామసభ ద్వారా సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి అందుబాటులోకి వచ్చి, స్థానిక నాయకులతో కలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. పెన్షన్ కార్యక్రమం సామాన్యులకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంలో గ్రామసభల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయాలన్న మంచి ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సాక్షాత్తు నేమకల్లు ఆంజినేయస్వామి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ముఖ్య నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి ఏర్పాట్లలో మండల నాయకులు

డి.హీరేహాళ్, నవంబర్ 29 ప్రభాతవార్త:

హెలిప్యాడ్ స్థలమును పరిశీలిస్తున్న నాయకులు.

రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలం, నేమకల్లు గ్రామానికి ఈ నెల 30న శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న సందర్భంగా ఏర్పాట్లలోతమ్ముళ్ళు పాల్గొన్నారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండలానికి చెందిన మండల బూత్ కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున, తెదేపా నాయకులు శ్రీరాములు, దొడగట్ట రామాంజినేయులు తదితరఉలతో కలలిసి బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో జరుగుతున్న ముఖ్యమంత్రి ఏర్పాట్ల పనులోన్ల నాయకులకు, అధికారులకు తమ వంతు సహకారాన్ని అందించారు. తమ్ముళ్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అధికారుల వెంట ఉంటూ గ్రామంలో హెలీఫ్యాడ్ స్థలాన్ని, నేమకల్లు శ్రీ ఆంజినేయస్వామ దేవాలయాన్ని, నేమకల్లులో గ్రామసభ నిర్వహించే ప్రాంతంలోని ఏర్పాట్లలో పాల్గొన్నారు.

జీడిపల్లి రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చి పుష్కరకాలం గడిచిపోయింది

అయినా 114 చెరువులకు నీరు రాలేదు

ఎన్నికలలో గెలుపుకు మాత్రమే ఉపయోగించుకున్న నాయకులు

సీనియర్ కాంగ్రెస్ నేత చల్లపల్లి వీరయ్య చౌదరి

కళ్యాణదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త

సీనియర్ కాంగ్రెస్ నేత చల్లపల్లి వీరయ్య చౌదరి

కళ్యాణదుర్గం నియోజకవర్గానికి వరప్రసాధిని అయినా హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా 114 చెరువులకు సాగునీరు అందించే ప్రక్రియకు 12 ఏళ్లు గడిచిపోయిన ఇంకా కార్యరూపం దాల్చలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చల్లపల్లి వీరయ్య చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా మల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు వందలాది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి నీటిని జీడిపల్లి వరకు తీసుకువచ్చిన నాటి రెవెన్యూ శాఖ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ముఖ్యమైన నేతలందరూ నాడు పాదయాత్రలో పాల్గొన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి కేవలం 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని 114 చెరువులకు సాగునీరు వస్తుందని అందరూ భావించారు. అయితే అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ పతనం కావడం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు అధికారంలోకి వచ్చి 114 చెరువులకు సాగునీరు ఇచ్చే ప్రక్రియను చేపడతామని ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి, గట్టు దాటిన తర్వాత తెప్ప తగిలేసినట్టు మిన్నకుండి పోయారు. నవంబర్ 29,2012న జీడిపల్లి రిజర్వాయర్కు కృష్ణా జలాలు తీసుకువచ్చి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పరిష్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేందుకు కళ్యాణ దుర్గంలో కార్యక్రమాన్ని నిర్వహించి మరోసారి ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే సురేంద్రబాబు 114 చెరువులకు సాగునీరు ఇచ్చే కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాంట్రాక్టర్ కావడంతో పాటు, ఎన్నికలలో ప్రధాన హామీ ఇచ్చారని, ఆయన నేతృత్వంలోనే కళ్యాణదుర్గం చెరువులకు సాగునీరు వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ ప్రయత్నం సఫలీకృతం అయ్యేందుకు అందరూ సహకరించాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు.

దేవాలయంలో మాస శివరాత్రి పూజలు

కణేకల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త:



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప మాలాదారులు.

కణేకల్లు మండల కేంద్రం చెరువుగట్టు దగ్గర వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాలంలో పుట్టమన్నుతో చేసిన శివలింగాలకు వివిధ అభిషేకాలు చేసి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలవేసిన వందలాది మంది అయ్యప్పలు వారి వారి గొత్త నామాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వినయ్‌స్వామి, సాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ఆలయ అధ్యక్షులు నాగభూషణం, ప్రకాష్, మాల వేసిన స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానం ఏర్పాటు చేయాలి

డి.హీరేహాళ్, నవంబర్ 29 ప్రభాతవార్త:

ఓబులాపురం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కోరి మల్లికార్జున

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు కర్ణాటక సరిహద్దున అత్యంత మారుమూలనున్న డి.హీరేహాళ్ మండలంలో న్యాయస్థానం ఏర్పాటు చేయాలని ఓబులాపురం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కోరి మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వంకు విన్నవించారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన సరిహద్దున ఉన్న మండలంకు తమ నాయకుడు రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి న్యాయస్థానం ఏర్పాటుకు సహరించి తోడ్పాటు అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇక్కడ న్యాయస్థానం ఏర్పాటుతో గొడవలు, స్టేషన్ బెయిల్ తదితర చిన్న చితక లాంటి అనేక కేసులు ఇక్కడే పరిష్కారం అవుతాయని దీంతో బాధితులకు ప్రయాణంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన తెలిపారు. మండలంలో గత ఎన్నో ఏళ్లుగా భూ వివాదాలు, పొలాల దారుల గొడవలు, దాయాదుల దాడుల లాంటి ఎన్నో సమస్యలు నేటికి పలు న్యాయస్థానాల్లో మగ్గుతున్నాయని, స్థానికంగా న్యాయస్థానం ఏర్పాటు అయితే వీటికి సకాలంలో పరిష్కారం లభిందచే అవకాశం ఉంటుందని ఆయన అబిప్రాయం వ్యక్తం చేశారు.

చిన్నారి చేతన్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ..!

సిపిఐ పార్టీ అధ్యక్షురాలు పవిత్ర,

మడకశిర టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త

చిన్నారి చేతన్ హత్యను ఖండిస్తూ చెతన్ ఆత్మకు శాంతి చేకూరాలని సిపిఐ తాలూకా సెక్రెటరీ పవిత్ర ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి చేతన్ ఆత్మ శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు.బాలుడు మృతికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. పెద్దఎత్తున విద్యార్థి చైతన్ హత్య చేసిన హంతకున్ని అరెస్ట్‌చేసి కఠినశిక్షించాలని నినాదాలుచేశారు. అనంతరం సిపిఐ పార్టీ సెక్రెటరీ పవిత్ర మాట్లాడుతూ: ఆమిదాల గొంది గ్రామంలోని హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు చెతన్ ను పాఠశాల నుండి మామ కిడ్నాప్‌చేసి మడకశిర పావగడ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో బాలుడిని హతమార్చడం దారుణంఅన్నారు. ఇప్పటికైనాఇలాంటివి పునరావృతంకాకుండా నిందితులను ప్రభుత్వం పోలీస్ అధికారయంత్రంగం కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులపై శ్రద్ధ వహించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. నిందితుని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకొవ్వొత్తుల ర్యాలీలో పట్టణంలోని బీసీ ...ఎస్సీ హాస్టల్ విద్యార్థులు విద్యార్థినీలు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

చేతన్ హత్య చేసిన వారిని వెంటనే ఉరితీయాలంటూ విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న దృశ్యం

లేపాక్షి హుండీ ఆదాయం రూ.7.71 లక్షలు

లేపాక్షి, నవంబర్ 29 ప్రభాతవార్త



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో శుక్రవారం లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్, ఇఒ నరసింహమూర్తిల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీ మొత్తం 7,71,527 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, రామానందన్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

కొండూరు హత్య కేసులో నిందితుడు అరెస్ట్

లేపాక్షి, నవంబర్ 29 ప్రభాతవార్త

వివరాలు వెల్లడిస్తున్న సిఐ జనార్ధన్

మండలంలోని కొండూరు గ్రామంలో భార్యను హత్య చేసిన సంఘటనలో నిందితుడైన భర్త రాజశేఖర్‌ను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. రాజశేఖర్ తన భార్య ఈశ్వరమ్మపై అనుమానంతో ఈ నెల 27వతేదీ తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడన్నారు. ఈ హత్య కేసుకు సంబంధించి ముద్దాయి రాజశేఖర్‌ను గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో లేపాక్షి గ్రామ శివారులోని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రక్తపు మరకలు వున్న సూరకత్తి, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసును త్వరితగతిన ఛేదించడం పట్ల డిఎస్‌పి మహేష్, సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రలను జిల్లా ఎస్‌పి రత్న అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీడిపల్లి రిజర్వాయర్ పై పాదయాత్ర

నీలకంఠాపురం రఘువీరారెడ్డి చిత్రపటానికి కృష్ణా జలాభిషేకం

కళ్యాణదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు జిల్లా మల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు అపర భగీరథుడు లాగా అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి రఘువీరారెడ్డి సాగునీరు తీసుకువచ్చి 12 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ రామ్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జగజీవన్ రామ్ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా టి సర్కిల్ కూడలిలో రఘువీరారెడ్డి చిత్రపటానికి కృష్ణా జలాలతో అభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జీడిపల్లి ర

.ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం
- స్వర్ణోత్సవ జిల్లా మ హాసభలను జయప్రదం చేద్దాం - యుటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) జిల్లా కార్యాల యంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంనకు ముందుగా స్వర్ణోత్సవ ర్యాలీ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి రామ్ నరేష్ ఫంక్షన్ హాల్, విద్యుత్ నగర్ సర్కిల్ మీదు గా 60 మంది ఉపాధ్యాయులతో స్వర్ణోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శి ప్రమీళ, సుబ్బరాయుడులు మాట్లాడుతూ.. డిసెంబర్ 1, 2024 ఆదివారం రాయ దుర్గం ప్రభుత్వ కళాశాలలో జరిగే జిల్లా స్వర్ణోత్సవ మహా సభలను జ యప్రదం చేయండని పిలుపునిచ్చారు. 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన యుటిఎఫ్ 2024కు 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణో త్సవ మహా స భలు ఘనంగా నిర్వహజంచడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో సంఘ దిశ నిర్దేశాలను, భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించి ఆమో దం తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతము చే యాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల సంఖ్యను పెరిగేలా ఉపా ధ్యా యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉపాధ్యాయ సమ స్య లు, 117 జిఓ రద్దు, డిఎ బకా యిలు, పిఆర్‌సి బకాయిలు, ఎపి జిఎల్‌సి బకాయిలు, యా ప్‌ల రద్దు, అపార్‌పై ఒత్తిడి, తదితర సమ స్యలను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాల ని డిమాండ్ చేశారు. అనం తరం బుక్కరాయ సముద్రం, రాప్తాడు, మండలాల నూతన కార్యవర్గంను ఎన్నికల అధికారి ఎస్‌వివి రమ ణయ్య, ఎన్నికల పరిశీలకులుగా సి.లింగ మయ్యల ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.

అధ్యక్షులు బి.మహ్మద్‌గౌస్

ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్

బుక్కరాయ సముద్రం కమిటీ : గౌరవాధ్యక్షులుగా వి.హెన్రీమార్క్, అధ్యక్షులుగా బి.మహ్మద్‌గౌస్, ప్రధాన కార్యదర్శిగా సి.పవన్‌కుమార్, సహా ధ్యక్షులుగా శివ ప్రసాద్, అనురాధ, కోశాధికారిగా బాబూరావు, జిల్లా మహా సభ ప్రతినిధులు సీతారామిరెడ్డి, సుబ్బరాయుడు, కార్యదర్శిలుగా దివాకర్‌రె డ్డి, పుల్లన్న, లక్ష్మినారాయణ, వన్నప్ప, అరుణ, మేరీ తదితరలు ఎన్నిక య్యారు.

సిఎం ఆర్ఎఫ్‌లో అర్బన్ నియోజకవర్గానికి పెద్ద పీట
- సీఎం పంపిణీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

.పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరిస్తున్నారని, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన ఆనరు. అనం తరం అర్బన్ నియోజకవర్గంలోని 5 మందికి 8 లక్షల 28వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వివిధ జబ్బులతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించకుండా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఈ సాయం అందింది. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం ఆర్ఎఫ్ విషయంలో ముఖ్యమంత్రి చాలా ఉదారంగా సాయం చేస్తు న్నార ని, ఎవరికీ కష్టం ఉందన్నా వెంటనే డబ్బులు ఇస్తున్నారన్నారు. ఇప్పటి వర కు మొత్తం 27 మందికి 45 లక్షల 45వేల రూపాయలు అందిం చారన్నారు. పేద వారి ఆరోగ్యం విషయంలో కానీ, పథకాలు అందించడంలో కానీ పార్టీలు చూడటం లేదని ఎమ్మె ల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడి పి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరే షన్ అండ్ కార్పోరేషన్ డైరెక్టర్ పో తల లక్ష్మిసరసింహులు, వా ల్మీకి ఫెడరేషన్ అండ్ డెవ లప్‌మెంట్ కార్పోరేషన్ డైరె క్టర్ పిఎల్ఎన్ మూర్తి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, టిడిపి నాయకులు డాక్టర్ హరి, తమ్మినేని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రాయలసీమ కళాకారులకు సువర్ణావకాశం
- 1న అనంతలో గాయనీ గాయకుల ఎంపిక
- ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్

అనంతపురం కల్చరల్, నవంబర్ 29 ప్రభాతవార్త

రాయలసీమలోని కళాకారులకు అద్భుత అవకాశం కల్పించడం కోసం సూరేళ్ల నా ఊరు కావ్యం పాడేందుకు గాయనీ గాయకులను ఎంపిక చేసు న్నట్లు ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. డిసెంబర్ 1న అనంతపురం నగరంటలని ప్రెస్‌క ్లబ్‌లో ఉదయం 9 నుంచిసాయంత్రం 5 గంటల వరకు గాయనీ, గాయకుల ఎంపిక కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 243 చరణాల గేయ కావ్యాన్ని 243 మంది గాయనీ గాయకులతో ఆలపించేందుకు ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మట్టి గొంతులను వెలికుఇతీసి ఈ పాటలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతున్నామని, అందులో భాగంగా ఇక్కడికి వచ్చా మన్నారు. కావున 1వ తేదీ ప్రెస్ క్లబ్‌లో జరిగే ఈ కార్యక్ర మానికి రాయ లసీమ జిల్లాలోని కళాకా రులందరూ సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఎంపి కలో భాగంగా మధ్యాహ్నం భోజ న వసతి కల్పించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వాల్మీకి హరి, జూ పాక శివ, గూ దూరు మహేష్, వెంకటరావు, టీహెచ్ యేసయ్య, పుల్లయ్యప్ప, రేలా గోపాల్, సురేష్, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్

మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని కలిసిన లావనూరు
- రాజకీయంగా ఉన్నతంగాఎదగాలంటూ ఆకాంక్ష

పామిడి, నవంబర్ 29 ప్రభాతవార్త

గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ వై.వెం కట్రామిరెడ్డి రాజకీయంగా ఉన్నతంగా ఎదగాలని ఆ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదరి ్శ జడ్పిటిసి సభ్యులు లావనూరు శోభారాణజ భర్త లావనూరు మధు సూధన్‌రెడ్డి ఆకాంక్షించారు. వెన్ను నొప్పితో సతమతవమవుతూ ఆపరేష ్నచేయించుకుని హైదరాబాద్‌లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ వై.వెంకట్రామిరెడ్డి శుక్రవారం కలిసిన ఆ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జడ్పిటిసి సభ్యురాలు లావనూరు శోభారాణజ భర్త లావనూరు మధు సూధన్‌రెడ్డి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. వైవిఆర్ కుటుంబానికి పామిడి మండల ంతో ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని ఇక్కడి ప్రజలు ఎలాంటి సమస్యలను తీసుకెళ్లినా ఆయన తక్షణం స్పందించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రా మిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజా భ్యున్నతికి పాటుపడ్డారని ఈ క్రమంలో పామిడి అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక నిధులతో పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నా రు. పార్టీ నిర్మాణం కార్యకర్తల సంక్షే మా నికి అహర్నిశలు శ్రమిస్తున్న వై.వెం కట్రా మిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆయ నకు దేవుడు ఆయురా రోగ్యాలను ప్రసాదిం చా లని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు లావ నూరు మధుసూధన్‌రెడ్డి వెల్లడించారు.

వైవిఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియ జేస్తున్న లావనూరు మధుసూధన్‌రెడ్డి

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు పనిభద్రత కల్పించాలి
- ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

విద్యుత్ రీడర్స్ సమస్యలు పరిష్కరకించాలని శుక్రవారం ఎఐటియుసి అనుబంధ ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర పిలుపులో భాగంగా అనంత పు రం నగరంలోని విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్మార్ట్ మీ టర్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలకు ఉన్న శ్రద్ద దీనినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న మీటర్ రీడర్స్‌ను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. డిగ్రీ, పీజీలు చదువుతున్న యువకుల ఉద్యోగాలు రాక పొట్టకూటి కోసం ఈ వృత్తిని ఎంచుకుని అనేక సంవత్సరాలు నుంచి చేస్తూ ఉన్నారన్నారు. ఉన్న ట్టుండి స్మార్ట్ మీటర్లు బిగిస్తే వీరి పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్షులు చిరంజీవి, ఏపి మీటర్ రీడర్స్ రాష్ట్ర కోశాధికారి రమేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు రాము, సుబ్ర హ్మ ణ్యం, నాయకులు సలీం, పవన్‌కుమార్, దేవా తదితరులు పాల్గొన్నారు

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్‌మీటర్స్ రీడర్స్, ఎఐటియుసి నాయకులు

టౌన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్.మురళీకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిమెంట్ కంపెనీ డీలర్లు

అనంతపురం అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం టౌన్ బ్యాంక్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళీధ ర్‌కు అనంతపురం సిమెంట్ కంపెనీ డీలర్లు జన్మదిన శుభాకా ంక్షలు తెలిపారు. శుక్రవారం సిమెంట్ కంపెనీ డీలర్లు సుధాక ర్‌గౌడ్ ఆధ్వర్యంలో అర్బన్ బ్యా ంక్ కార్యాలయంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. టౌన్ బ్యాంక్ అధ్యక్షులుగా అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి అంకితభావంతో పని చేశారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ పురోగతికి ఎన్నో సంక్షేమ, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని కొనియా డారు. మురళీధర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారి భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షజం చారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిమెంట్ డీలరు ఉల గోపి ఆనంద్, రాజేంద్ర, రాజ, ముత్యాలు, సోమశేఖర్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

జెఎల్.మురళీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

విద్య శాఖలో విచిత్ర బదిలీలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో పని చేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్లు, డిప్యూటీ డీఈఓలు బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్-2గా పనిచేస్తూ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాగరాజును రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి బదిలీ చేస్తూ విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఏడి స్థాయి అధికారిని నియమించాలి లేదా ఉన్న ఏడికి ఎఫ్ఏసి బాధ్యతలు ఉపయోగించాలి, అలా కాదని కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పర్యవేక్షకులుగా పని చేస్తున్న ఎన్.రాజశేఖర్‌కు ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగిస్తూ బదిలీ చేయడం విద్యాశాఖ ఉద్యోగులను ఆశ్చర్యానికి గురి చేసింది. అంతేకాకుండా ఆ ఏడి సమగ్ర శిక్ష ఏపిసిగా కూడా కొనసాగుతున్నారు. అయితే ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. కనీసం ఎఫ్ఏసి బాధ్యతలు కూడా ఎవరికి అప్పగించలేదు. అదే విధంగా పెనుకొండ డిప్యూటీ డీఈఓగా పని చేస్తున్న రంగస్వామిని చిత్తూరు జిల్లా డిఈఓ కార్యాలయం ఏడిగా బదిలీ చేశారు. ఈయన వచ్చే మరో మూడు నెలలు (ఫిబ్రవరి)లో పదవీ విరమణ పొందనున్నారు. ఆరు నెలలు సర్వీస్ ఉన్న వారిని బదిలీ చేయకూడదని ప్రభుత్వ నిబంధన ఉంది. అయితే ఈ బదిలీల్లో ఆ నిబంధనలను పాటించలేదని పలువురు విద్యాశాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

.పవిత్ర అయ్యప్ప మాలలో ఉంటూ అసత్య ప్రచారాలా..?
- నగర అభివృద్ధి చేసిన ఘనత అనంతదే..
- ఎస్సీ సెల్ నేత పెన్నోబిళేసు

అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త

పవిత్ర అయ్యప్ప మాలలో ఉంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గత ఐదేళ్లలో నగరాభివృద్ధి జరగలేదంటూ పదేపదే అసత్య ప్రచారంచేయడం తగదని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెన్నోబిలేసు పేర్కొన్నారు జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావ ేశంలో మాట్లాడుతూ.. గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధి అనంత పురం నగరంలో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హయాంలో జరిగిం దన్నా రు. అనంతపురం అర్బన్‌తోపాటు నియోజక వర్గ పరిధిలోని నాలుగు పంచాయితీలలో రూ.850 కోట్ల పైబడి ఖర్చు చేసిన ఘనత అనంతకు మాత్రమే దక్కుతుందన్నారు. నగర ప్రజలకు ఇబ్బందిగా ఉన్న పంగల్‌రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు నగరం మీదుగా నాలుగు వరుసల రహదారిని తీర్చి దిదద్దం ప్రతి డివిజన్‌లోని రూ.15 నుంచి 20 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేయడం, నాలుగు పంచాయితీల ప రిధిలోని రూ.120 కోట్లకుపైగా ఖర్చు చేసి శివారు కాలనీలకు సైతం రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ప్రజల మన్ననలను అనంత వెంకటరామిరెడ్డి చూరగొన్నా రన్నారు. నియోజకవర్గ పరిధిలో ఏ ప్రాంతానికి వెళ్లిన అనంత వెంకటరా మిరెడ్డి మ ఆర్కు అభివృద్ధి కనిపిస్తుందన్నారు. అయితే ఎన్నిల సమయంలో ఆగిన పనులను ఇప్పుడు చేపడుతూ తామే అభివృద్ధి చేస్తున్నామని, ఐదేళ్లలో ఏమీ అభివృద్ధి జరగలే దని ఎమ్మెల్యే చెప్పుకోవడం సరైంది కాదన్నారు. ఆరు నెలల టీడీపీ పాలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకొచ్చిన నిధులు ఏమైనా ఉన్నాయి అంటే అవి ఉపాధిహామీ నిధులు నాలుగు పంచాయితీలకు మాత్ర మే అన్నారు. ఎలాంటి నిధులు తీసుకురాకుండానే అభివృద్ధి చేశామని చెపు ్పకోవడం ఆయనకే చెల్లిందన్నారు. మీకు అభివృద్ధి చేయాలన్న తపన ఉంటే నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలే తప్పా గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన నిధులు, మం జూరైన పనులను చూపిస్తూ నేనే అభివృద్ధి చేసానని చెప్పుకోవడం మాను కోవాలన్నారు. మీరు ఎన్ని అసత్యాలు చెప్పినా నగర ప్రజలకు వాస్తవాలు తెలుసన్నారు.

మాట్లాడుతున్న పెన్నోబిళేసు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన ఆదినారాయణ

.శింగనమల, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీబ్రా హ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పోరే షన్ డైరెక్టర్‌గా ఎంపికైన ఎం.ఆది నారాయణ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీని కలిసి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావ ణిశ్రీ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీనవర్గాలకు పెద్ద పీట వేయడం పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను గుర్తించి వారికి సరైన గౌరవం ఇవ్వడం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు కా యల సురేష్, డీలర్లు సత్యనారాయణ, మసూధ్‌వలి, వెంకటప్ప, సురే ంద్ర, చితంబరప్ప, ప్రసాద్, కడియాల ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పూలబొకేను అందిస్తున్న ఆదినారాయణ

ఎన్ఎంఎంఎస్ మాదిరి ప్రశ్న పత్రాలు ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

స్కూల్ అసిస్టెంట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాది రిగా ముద్రించిన ఎన్ఎంఎంఎస్ మాదిరి ప్రశ్న పత్రాలను శుక్రవారం డిఇఓ ప్రసాద్‌బాబు, ఏసి గోవిందనాయక్ ఆవిష్కరించారు. ఈ ప్రశ్న పత్రా లను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని డిసెంబర్ 8న నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సన్నద్ధం అవడానికి ఇది చక్కటి అవకాశం. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ ఇటువంటి చక్కటి కార్యక్రమం నిర్వహించడం, మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం సంతోషకరం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఎ ఎపి రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకరయ్య, జిల్లా అధ్యక్షుడు శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై ఎంఈవో-1 వేధింపులు...!
వేధింపులు తాళలేక ఉద్యోగానికి రాజీనామ చేసిన ఇద్దరు ఉద్యోగులు
విషయాన్ని భయటకు రానివ్వకుండా గోప్యంగా ఉంచిన ఆ ఎంఈవో
ఇది విడపనకల్లు ఎంఈవో-1 శ్రీనివాసరావు తీరు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

.ఆ మండల విద్యాశాఖ అధికారి వేధింపులు తాళలేక తన వద్ద ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు తమ ఉద్యోగానికి రాజీనామ చేశారు. ఈ విషయాన్ని ఆయన భయటకురానివ్వకుండా గోప్యంగా ఉం చడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అనంతపురం జిల్లా విడప నకల్లు మండల విద్యాశాఖ కార్యాలయం (ఎంఆర్‌సి) లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న డి.ప్రభాకర్‌రెడ్డి, ఎంఐఎస్ హరిత గత కొంత కాలంగా పనిచేస్తున్నారు. ఆ కార్యాలయంలో అకౌంట్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా వుంది. ముగ్గురు సిఆర్‌పిలకు గాను ఇద్దరు మాత్రమే పనిచేస్తు న్నారు. అయితే ఎంఈవో-1 శ్రీనివాసరావు ఆ ఇద్దరు ఉద్యోగులతో రాత్రి వరకు పని చేయించుకుంటారని, ఎప్పుడైనా ఒక రోజు ఉదయం ఐదు, పది నిమిషాలు ఆలస్యం డ్యూటీకి వస్తే తనకు ఇష్టం వచ్చినట్లు దురుసుగా ప్రవర్తిస్తారని, అలా చెప్పుకుంటూపోతే చాలానే వున్నాయని ఆ ఇద్దరు ఉద్యో గులు ఆరోపిస్తున్నారు.

ఆ ఇద్దరు ఉద్యోగులకు ఆ ఉద్యోగమే జీవనధారం కావడంతో కుటుంబ పోషణ కోసం ఆ వేధింపులకు అలాగే కొన్ని నెలలు భరిస్తూ వచ్చారు. ఆ వేధింపులు రోజు రోజుకు అధికం కావడంతో వాటిని తాళలేక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఈ ఎడాది ఏప్రిల్ 27 తన ఉద్యో గానికి రాజీనామ చేసి తన రాజీనామ లెటర్‌ను ఎంఈవో-1కు వాట్సాఫ్‌లో పంపిం చడం జరిగింది. అలాగే ఎంఐఎస్ కూడా అదే నెల 29వ తేదీ తన ఉద్యో గానికి రాజీనామ చేసింది. అయితే ఈ విషయం భయటకు వస్తే ఉన్నతా ధికారులు తనపై చర్యలు తీసుకుంటారని ఆ ఎంఈవో-1 ముందుగా భావించి విషయాన్ని భయటకు రానివ్వకుండా గోప్యంగా ఉంచడం గమనార్హం. అయితే ఈ విషయం ఆ నోట ఈ నోట భయటకు రావడంతో ఆ ఎంఈ వో-1 మొదటి నుంచి వివాదస్పదమేనని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తు న్నారు. ఆయన వ్యవహరిస్తున్న తీరును కొందరు ఆ నియోజ కవర్గ ప్రజా ప్రతినిధి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు తెలిసింది. కావున ఉన్నతాధికారులు స్పందించి ఆయనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు ఉద్యో గులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే. దీనిపై ఎంఈఓ-1ను వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఫోన్ చేయగా ఆయన చాలా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.

విచారించి చర్యలు తీసుకుంటాం : డీఈవో ఎం.ప్రసాద్‌బాబు

విడపనకల్లు మండల ఎంఆర్‌సిలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు ఎఈవో-1 శ్రీనివాసరావు వేధింపులు తాళలేక ఉద్యోగానికి రాజీనామ చేసిన విషయం నా దృష్టికి రాలేదు. నేను కొత్తగా జిల్లాకు వచ్చాయి. అయితే ఈ విషయంపై సమగ్రంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.


ఆ ఇద్దరు ఉద్యోగుల రాజీనామా లెటర్లు

ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగ జాతర
- టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు - ఎస్ఆర్ఐటి కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, నవంబర్ 29 ప్రభాతవార్త

నియోకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మం డలం రోటరీ పురంలో ఉ న్న శ్రీనివాసరా మానుజన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) ఇంజినీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేట్ బ్యాచ్‌కుచెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టిసిఎస్‌లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు ఎస్ఆం ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూ రు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఆర్ఐటి కళాశాలలో నిర్వహించిన పత్రికా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. 138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫతో ఒక్కొక్కరికి సంవత్సరానికి 9 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు వచ్చాయన్నారు. డిజిటల్ ఆఫర్‌తో 21 మందికి సంవత్సరానికి 7 లక్షల ప్యాకేజీతో మింజ్యా ఆఫర్‌తో 115 మందికి సంవత్స రానికి 3 లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాశాలలో ఎక్కువశా తం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గరి ్వంచ దగ్గ విషయం అన్నారు. ప్రభ/ త్వం అందించిన ఫీజు రీయెంబర్స్‌మెంట్ ద్వారా చదువుకుని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే చదువే మార్గమని, ఉద్యోగాలు సాధించిన వారిని మరికొంత మంది విద్యా ర్థులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికా నికిచ ్దువు అడ్డుకాదని, కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైనా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా 9 లక్షల ప్యాకేజీ పొందిన విద్యార్థి రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తమకు ఉద్యోగం సాధించడానికి కృషిచేసిన యా జమాన్యా నికి, బోధకులకు ధన్యవాదాలు తెలిపారు. హర్షిత రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి జెరాక్స్ సెంటర్ నిర్వహిస్తూ, తన తల్లి హౌస్ వైఫ్ అని ప్రభుత్వం కల్పించిన ఫీజు రీయెంబర్స్‌మెంట్ వసతి దీవెనను వినియో గించుకుని చదివి తనకు టీసీఎస్ కంపెనీలో ఉద్యోగం రావడం ఎంతో సంతోషంగాఉందని, మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకుని ఉన్నతస్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటా మన్నారు. ఈ సందర్భంగా 7 లక్షల

04ATP29_04ATP29.qxd 29-11-2024 PM 11:17 Page 1

గతంలో ఎమ్మెల్యే మాదిరిగా స్టాక్ పాయింట్ వారితో మామూళ్లు గుంజడం లేదు

- తూకం కరెక్టుగా ఇవ్వాలి - ఎమ్మెల్యే ఎంఎస్.రాజు - తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే - ఆకస్మిక తనిఖీ అంటే ఎలా ఉంటుందో రుచి చూపిన ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాతున్న ఎమ్మెల్యే

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అగళి, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆకస్మిక తనిఖీ అంటే ఎలా ఉంటుందో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అధికారులకు రుచిచూపించారు. నిన్నటి రోజు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరుకు వెళ్లిన ఎమ్మెల్యే ఈ రోజు ఉదయం పిఎకుగాని, ఇతర అధికారులకు కానీ, నాయకులకు గాను విషయం తెలపకుండా బ్యాడిగెర మీదుగా అగళి తహశీల్దారు కార్యాలయానికి వచ్చి ఆకస్మిక తనిఖీ చేశారు. అకస్మిక తనిఖీ అంటే ఎలా ఉంటు ందో అధికారులకు ఎమ్మెల్యే రుచి చూపించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకుగానీ, ఏపికు గాని, ఇతరాత్ర ఎవరికీ తెలపకుండా తన పర్యటనను గోప్యంగా ఉంచి ఆకస్మిక తనిఖీ చేశా రు. తహశీల్దారు సుబ్బారావు, సిఎస్‌డిటి భాగ్యమ్మ, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సర్వేయర్ మారుతి, విఆర్ఓలు, సర్వేయర్ల హాజరు పట్టిని పరిశీలించారు. కార్యాల యాన్ని కలియ తిరిగారు. ఉన్నఫలంగా ఎమ్మెల్యే రావడంతో ఎక్కడికక్కడ సిబ్బంది వారి సీట్లలో కూర్చుని పని చేసుకుంటున్నారు. అధికారుల రికార్డు లను, హాజరుల ను పరిశృలించిన అనంతరం అక్కడకొచ్చిన కొందరుప్ర జలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్టాక్ పాయింట్‌లో బియ్యం తక్కువ తూకం ఇస్తున్నారని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా గత ఎమ్మెల్యే మాదిరి స్టాక్ పాయింట్ వారితో నెలనెలా మామూళ్లు గుంజడం లేదని, తూకం సక్రమంగా ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం నామకావాస్తికే డీలర్లు బియ్యం పంపిణీ చేస్తున్నది ఎండియు వాహన దారులని వారిని తొలగించే విధంగాచర్యలు తీసుకోవాలని కొందరు ఎమ్మెల్యే దృషష్టికి తీసుకుపోగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలియజేశారు. ముఖ్యంగా మండల కేంద్రమైన అగళిలో బిసిలకు స్మశాన వాటిక లేకపోవడంతో ఒకరిపైన ఒకరు ఉన్న స్థలాలను శవాలను పూడ్చుకో వాల్సిన పరిస్థితి వచ్చిందని తెలపగా అందుకు తహశీల్దారుతో స్థలం ఎక్కడ ఉందని, ఉన్న చోట స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను ఆదేశించారు. రామనపల్లి పాఠశాలకు ఆకస్మిక తనికీకి వెళ్తుండగా ఎవరో ముందుగానే విషయం అక్కడకు చేరవేశారని తెలుసుకుని ఆ పాఠశాలను తనిఖీ చేయలేదు. ఎమ్మెల్యే తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్నరన్న కొందరు టిడిపి నాయకులు గంట తర్వాత అక్కడికి రావడం మొదలు పెట్టారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి రాజన్న, నాయకులు రవికుమార్, శ్రీనివాస్, రవికుమార్, కిష్టప్ప, రమేష్, హనుమంతరాయ, తిప్పేస్వామి, నరసింహప్ప, తదితరులు ఉన్నారు.

బాలుడి మామే కాలయముడయ్యాడు..!

పావగడ అటవీ ప్రాంతంలో గొంతు కోసి హత్య, హత్య కేసు హంతకులను తర్వలో అరెస్టు చేస్తాం, ఎస్పీ రత్న

అటవీ ప్రాంతంలో మృతుడు చిన్నారి చేతన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి రత్న

మడకశిర టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఆమిదాలగొంది ఉన్నత పాఠశాల వద్ద గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులచే కిడ్నాప్కు గురైన 8వ తరగతి విద్యార్థి చేతన్ కుమార్ కర్నాటకలోని పావగడ వద్ద అటవీప్రాంతాంలో హత్య చేసిన్నట్లు మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం గుర్తించారు. అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్ళి విద్యార్థి చేతులు, కాళ్లను తాడుతో కట్టి వేసి గొంతు కోసి కిరాతకంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళితే అమిదాల గొంది జిల్లా ఉన్నత పాఠశాలను గురువారం విద్యార్థి చేతనకుమార్ను గురు తెలియని వ్యక్తులు బైక్పై తీసుకెళ్లారు. వెంటనే గమనించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు సాయంత్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసుగా నమోదు చేసుకుని పోలీసులు విద్యార్థి అచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరో వైపు కుటుంబసభ్యులు, బంధువులు చేతన్ కుమార్ ను ఎప్పుడు చూస్తామని రాత్రంతా అందోళన చెందుతూ కంటిరేప్పకు నిద్రిలేక ఎదురు చూశారు. బాలుడు చైతన్ ను చంపివేశారని వేకువజా ముకే తెలియడంతో కుటుంబసభ్యుల కంట తడిని అపులేకపోయారు. ఎంత కష్టం వచ్చినా ఒకడే కుమారుడని ఎంతో అల్లారు ముద్దుగా చేతన్ కుమార్‌డిని పెంచుకుని మంచి విద్యావంతుడు కావాలని సక్రమంగా పాఠశాలకు పంపించేవారమని తెలిపారు. ఇలా మామ చేతిలోనే హత్యకు గురై శవమై చూస్తామని అనుకోలేదని తల్లి పుష్ప, తాత శ్రీరామప్ప, అవ్వ గంగమ్మ కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విద్యార్థిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మహిళలు, ప్రజలు ఆస్పత్రి వద్ద ఆరోపించారు. విద్యార్థి హత్యతో గ్రామంలో విషాదచాయలు అమలుకున్నారు. తర్వలోనే హంతకులు ఎంతటివారైనా సరే అరెస్టు చేస్తాం ఎస్పీ, చిన్నారి చేతన్ హత్య అని తెలుసుకున్న జిల్లా ఎస్పీ రత్న, డీఎస్పీ వెంకటేశ్వర్లు పావగడ తాలుకాలోని ఉల్లిబెట్ట తాండా సమీపంలోని అటవీ ప్రాంతంలో విద్యార్థి చేతన కుమార్ ను హత్య చేసిన ఘటన స్థలాన్ని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎస్పీ రత్న మాట్లాడు తూ: ఆమిదాలగొంది ఉన్నత పాఠశాల వద్ద నుంచి గుర్తు తెలియని వ్యక్తులు విద్యార్థి చేతన్ కుమార్ ను ఎక్కించుకెళ్లారని ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు గురువారం సాయంత్రం స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు వెంటనే విద్యార్థి అచూకి కోసం పోలీస్ టీమ్ లు గా విడిపోయి గాలించారు. అటవీ ప్రాంతానికి తీసుకెళ్ళి తాడుతో చేతులు కట్టి గొంతుకోసి హత్య చేశారని తెలిపారు. మరువపల్లిలో ఉన్న తాత శ్రీరామప్పకు ఫోన్ చేసి మీ మనవడు పాఠశాలలోఉన్నాడో లేదో చూసుకోవాలని చేప్పి ఫోన్ కట్ చేశారని కుటుంసభ్యులకు చెప్పారు. వివిధ కోణాల్లో హత్యను విచారణ చేసి తర్వలోనే హత్య చేసిన హంతకులను అరెస్టు చేస్తామని తెలిపారు. 13 ఏళ్ల క్రితమే భార్య భర్తలు వెంటకస్వామి, పుష్ప విడిపోయారు. అప్పటి నుంచి మరువపల్లిలో అవ్వతాతలు శ్రీరామప్ప, గంగమ్మ ఇంటిలోనే చేతన్ కూమార్, తల్లి పుష్ప ఉంటున్నారు. శవపరీక్ష నిర్వహించి మృతదేహాన్ని పోలీసులు కుటుంబసభ్యులకు అప్పగించారు. గంటల్లోని కేసును చేధించిన ఎస్పీ రత్న ఖి పెనుగొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు .సీఐలు రాగిరి రామయ్య, రాజ్ కూమార్, సిబ్బందిని నియోజకవర్గ ప్రజలు అభినందించారు .

హనుమాన్ సేవలో బాలయ్య రూ. 4 లక్షల విలువైన 65 టన్నుల పీఠం రాయి వితరణ

వితరణలో పాల్గొన్న ఎమ్మెల్యే పిఎ, ట్రస్ట్ చైర్మన్ తదితరులు

65 టన్నుల పీఠం రాయి ఇదే

హిందూపురం నవంబర్ 29 ప్రభాతవార్త శ్రీ సత్యసాయి జిల్లాలో మొట్ట మొదటిసారిగా హిందూపురం సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మైదానంలో అత్యంత ఎత్తైన 43 అడుగుల ఏక శిల అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన వంతుగా స్వామి వారి విగ్రహ ఏర్పాటుకు వినియోగించే పీఠం రాయిని ఏర్పాటు చేశారు. కర్ణాటకలో మధుగిరి సమీపంలోని కొండల్లో సుమారు 65 టన్నుల బరువైన పీఠం రాయిని రూ. 4 లక్షల వ్యయంతో కొనుగోలు చేసి శుక్రవారం ఇక్కడికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే తరపున లాంఛనంగా పిఏ బాలాజీ హాజరై శ్రీ అభయాంజనేయ స్వామి ట్రస్ట్ కు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ వైసీ చంద్రశేఖర్, సభ్యులు రాయల్ గోపాల్, కిషోర్, శిల్పి అశోక్ గుడియార్ తెలుగుదేశం నాయకులు బేవనహళ్లి ఆనంద్, హనుమంతు, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అమలు కాని భారత రాజ్యాంగం

- అపద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం - నగరమేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య

మాట్లాడుతున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 29 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు గడిచిన నేపథ్యం వున్నప్పటికి రాష్ట్రంలో మాత్రం భారత రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని నగర మేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య విమర్శించారు. మేయర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వారు కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, కమల్‌భూషణ్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజ్యాంగం ఉల్లంఘన అడుగడుగునా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి రాష్ట్రంలోని అనేక పోలీసుస్టేషన్లకు తిప్పుతూ వేధింపులకు గుర్తిచేస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన వారి కుటుంబీకులపై అశ్లీల పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రులు, నేతలు స్వయంగా పోలీసుస్టేషన్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదు చేసినా నేటికి చర్యలు తీసుకోకుండా రాజ్యాంగాన్ని అవహేళన చేసేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇంటింటికి సంక్షేమం, అభివృద్ధిని గడప వద్దకే అందించిన 2.60 లక్షల మంది వాలంటీర్లను అధికారంలోకి రాగానే 10 వేలు ఇస్తామని ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇస్వామని అర్హత వున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాటలు చెప్పి వారితో ఎన్నికల్లో పని చేయించుకుని అధికారంలోకి వచ్చి 6నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా వారిని మోసం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అపద్దపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఏ ఒక్క సంక్షేమ పథకాలను అందించకుండా అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. స్వాతంత్ర్య ఆవిర్భావం నుండి పార్లమెంట్‌తో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలోన పిఏసి పదవి ప్రతి పక్ష పార్టీకి సంఖ్యను చూడకుండా ఇస్తారని గతంలో పార్లమెంట్‌లో బిజెపికి ఇద్దరు సభ్యులు వున్నా పిఏసి పదవి ఇచ్చారన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభ వం వున్న చంద్రబాబు నాయుడు అందుకు భిన్నంగా రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పిఏసి సభ్యుల ఎంపికకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఓటింగ్ నిర్వహించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిందని వారు విమర్శిం చారు. డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ 40 ఏళ్ల విజనరీ నేత చంద్రబాబునాయుడు తన పార్టీ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నా రన్నారు. 6 నెలల పాలనలో అరాచకాలు, అప్పులు, డైవర్ట్ పాలిటిక్స్‌తో పాటు చెప్పిన హామీలను ఒక్కటి కూడా చేయలేమని చెబుతూ మండల సాక్షిగా ప్రజలకు చెప్పిన విజనరీ నాయకులు చంద్రబాబునాయుడు అని ఆమె ఎద్దేవా చేశారు. అధికార వికేంద్రీకరణ కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థను తొలుత విమర్శించి అధికారం కోసం వారిని వాడుకుని ఎన్నికలు ముగియగానే వారికి వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కుళ్లాయిస్వామి, కాకర్ల శీనా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కంపెనీల ఏర్పాటు దిశగాఎదగాలి

- జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు



సర్టిఫికెట్లు అందిస్తున్న విసి సుదర్శన్‌రావు

అనంతపురంసిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త

ప్రతి పరిశోధక విద్యార్థి ఒక కంపెనీ ఏర్పాటు దిశగా ఎదగాలని జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు సూరచించారు. జెఎన్‌టియుఏ ఎలక్ట్రానికల్ విభాగం సెమినాల్ హాల్‌లో ఐదు రోజులపాటు జరుగుతున్న ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వాహనాల ప్రాధాన్యత పెరిగిందని, రాబోయే కాలంలో కూడా ఎలక్ట్రానిక్ వాహనాల ప్రాధాన్యత మ రింత పెరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వాహన రంగంలో కొత్తకొత్త మార్పులు వస్తున్నాయని, విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాహనాలపైన పరిశోధనలు చేయాలని సూచించారు. ఎలక్ట్రిక్ విద్యార్థులు ఉద్యోగాలు పొందే దిశగా సూచించారు. కొత్త ప్రాజెక్టులను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న అధ్యాపకులకు విసి సుదర్శన్‌రావు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమానికి కన్వీనరన్‌గా డా. రాజశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్‌గా సుజాత, కోకోఆర్డినేటర్‌గా భరత్‌కుమార్, నాగభూషణం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, నవంబర్ 29 : (ప్రభాతవార్త బ్యూరో) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈనెల 30వ తేదీన శనివారం బొమ్మన హల్ మండలం నేమకల్లు గ్రామంలో పర్యటించనున్నారని, రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు వెంటనే పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి బొమ్మన హల్ మండలం, నేమకల్లు గ్రామానికి ఈనెల 30వ తేదీన శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రానున్న సందర్భ ంగా నేమకల్లు గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసే లబ్ధిదారుల గృహాలను, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని, నేమకల్లులో గ్రామసభ నిర్వహించే ప్రాంతంలో ఏర్పాట్లను ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, రాష్ట్ర సెర్ప్ సీఈవో వీర పాండ్యన్,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వారు అధికారులను ఆదేశించారు....అనంతరం బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్య టన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొట్టమొదటిసారిగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా పర్యటనకు వస్తున్నారని, ఇందుకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులంతా ప్రోటోకాల్ ప్రకారం నడుచుకోవాలని, ఎవరు కూడా కంగారు పడాల్సిన అవసరం లేదని, అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు ఆదేశించారు..

గుత్తి ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి పరుస్తాం

- గర్భవతులకు భోజనం వడ్డించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతున్న దృశ్యం

ఎమ్మెల్యే భోజనాన్ని వడ్డిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 29 ప్రభాతవార్త

జాతీయ రహదారులు, రైల్వే జంక్షన్ నడుమ వున్న గుత్తి ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిలో అభివృద్ధి సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల చికిత్స నిమిత్తం ఖాళీగా వున్న వైద్య సిబ్బంది, డాక్టర్లను నియమించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ట్రామా సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో టాయిలెట్లను ఏర్పాటు చేస్తామని, అంతర్గత రోడ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలిని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కన్వీనర్‌గా వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప, సభ్యులుగా రిటైర్డ్ వైద్యాధికారి డాక్టర్ కృష్ణగోపాల్‌రెడ్డి, హేమలత, శ్రీనివాసులు, రమేష్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంపిడిఒ ప్రభాకర్‌నా యక్‌లతో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన గత కొన్ని నెలలుగా గర్భవతులకు ఎమ్మెల్యే తల్లి శాదరమ్మ, సోదరుని భార్య త్రివేణిల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉచిత భోజన వసతి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వారికి స్వయంగా భోజనా న్ని వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని తమ అదృష్టంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప, ఎమ్మెల్యే కుమారుడు గుమ్మనూరు ఈశ్వ ర్, సోదరుడు గుమ్మనూరు నారాయణ, పార్టీ కన్వీనర్లు ఎంకె చౌదరి, బద్రి వలి, డీలర్ సూరి, సుధాకర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

ధర్మవరం, నవంబర్ 29 ప్రభాతవార్త

ధర్వమరంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాడ్ భద్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ శుక్రవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవిఎం రక్షణ, భద్రతకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్ట్రర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివి ప్యాడ్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనికీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డిఒ మహేష్, ధర్మవరం ఇన్‌చార్జ్ తహశీల్దారు సురేష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఆర్ ఖయ్యూం, బిఎస్పీ పార్టీ ప్రతినిధి టిడిపి పార్టీ ప్రతినిధి, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక రుద్రాభిషేకం

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు రామకృష్ణశర్మ

భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీలక్ష్మీసత్యనారాయణ స్వామి, ఉమా సహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం శ్రీగణపతిపూజ, శ్రీఉమాచంద్రమౌళీశ్వరస్వామికి షోడశోపచార పూజ, ఏకవార క్షీర రుద్రాభిషేకము, పంచామృతాభిషేకం, శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకం, మహానైవేద్యం, మహామంగళహారతి, కార్తీకమాసం మహత్యం, కేదారేశ్వర కథ వివరణ తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీసాయి భక్తబృందం మహిళలచే శ్రీలలిత సహస్రనామ పారాయణం గావించారు. పెద్దఎత్తున భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఎన్టీఆర్ భరోసా నిధులు రూ.114.29 కోట్లు విడుదల

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, నవంబర్ 29 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈ నెల 30న పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న ఆదివారం కావడంతో ఒక రోజు ముందే ఇంటింటికి వెళ్లి పింఛను అందిస్తారన్నారు. అందుబాటులో లేనివారికి డిసెంబర్ 2న అంద జేస్తారన్నారు. డిసెంబర్ పింఛన్ల డబ్బు 2,65,277 మందికి రూ.114.29 కోట్లు ప్రభుత్వం నుంచి విడుదలైందన్నారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక నెల పింఛన్ తీసుకోకపోతే బకాయిలతో కలిపి రెండు నెల లకు ఒకేసారి ఇస్తామన్నారు. ఒకవేళ రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో మొత్తం అందజేస్తామన్నారు. శనివారం ఉదయం ఐదున్నర గంటలకే పింఛన్ పంపిణీ ప్రారంభించాలన్నారు. సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో సమయపాలన పాటిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని అధికారులు పర్యవేక్షించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత మండలాల్లోనే ఉండాలని ఆదేశించారు. ప్రతి గంటకు సమాచారాన్ని కలెక్టరేట్ కు చేరవేయాలన్నారు.

శివున్ని దర్శించుకున్న జె.సి దంపతులు

పూజల్లో పాల్గొన్న జె.సి దంపతులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలి ంగేశ్వరస్వామిని శుక్రవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి జె.సి ఉమారెడ్డిలు దర్శించుకున్నారు. పెళ్లిరోజును పురస్కరిం చుకుని వారు ఆలయానికి చేరుకోగానే వారికి ఆలయ అర్చకులు ఘనస్వా గతం పలికారు. అనంతరం వారు ఆలయంలోని శ్రీబుగ్గరామలి ంగేశ్వరస్వామిని, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్చారణలతో జె.సి ప్రభాకర్‌రెడ్డి దంపతులను ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాలు అందచేశారు.

రూరల్ క్రికెట్ లీగ్ అవకాశాలను వినియోగించుకోండి పిఎల్ ప్రకాష్ రెడ్డి

అనంతపురం క్లాక్ టవర్, నవంబర్ 29,ప్రభాతవర్త : ళి దీ గి తిదీదితి కలిసి గీ 15 బాయ్స్ రూరల్ క్రికెట్ లీగ్ 202425 శుక్రవార